క్లుప్తంగా

శిక్షణ బీట్ అధికారుల పర్యటన

జన్నారం: జన్నారం అటవీ డివిజన్‌లో శిక్షణ బీట్ అధికారులు మంగళవారం పర్యటించారు. దూలపల్లి ఫారెస్ట్ అకాడమీ నుంచి ఫారెస్ట్ అకాడమీ ఎఫ్‌డీవో సాహోతోపాటు 40 మంది శిక్షణ బీట్ అధికారులు ఉదయం జన్నారం చేరుకుని గేట్ నంబర్ 1 నుంచి బైసన్‌కుంట వరకు ట్రెక్కింగ్ చేశారు. అడవుల గురించి తెలుసుకున్నారు. ఇక్కడి సిబ్బంది అడవులు, వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. ప్రముఖ వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ పక్షులు, అంతరించిపోతున్న పక్షులు, విదేశీ పక్షులపై వివరించారు. సిబ్బంది మమత, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'హిందువుల మనోభావాలు కించపరిచే ఉద్దేశం లేదు'

తాండూర్: హిందూ దేవుళ్లను అవమానపర్చాలని కాని, హిందువుల మనోభావాలను దెబ్బతీయాలని కాని తనకు ఎలాంటి దురుద్దేశం లేదని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఓ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో వినాయక చవితి సమయంలో దేవుని విగ్రహం పరిమాణం, ఖర్చు విషయంలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీంతో హిందూ సంఘాల వారు, పలు వినాయక ఉత్సవ కమిటీల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు సిద్ధమయ్యారు. మంగళవారం వారంతా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవోతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ హిందూ సంఘాలు, వినాయక ఉత్సవ కమిటీ నాయకులతో మాట్లాడుతూ తనకు కూ డా దేవుడంటే అమితమైన భక్తి భావన ఉందని, తాను చేసిన వ్యాఖ్యల్లో ఏమన్న తప్పులు దొర్లి ఉంటే భేషరతుగా క్షమాపణ చెప్తున్నానన్నారు. దీంతో ఆందోళనకు సిద్ధమైన వారంతా శాంతించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

పాలఘోరీల గిరిజనులకు కౌన్సెలింగ్



గిరిజనులతో మాట్లాడుతున్న సీఐ, ఎఫ్‌డీవోలు

జన్నారం: జన్నారం అటవీ డివిజన్ ఇందన్‌పల్లి రేంజ్, కవ్వాల్ సెక్షన్‌లోని పాలఘోరీల ప్రాంతంలో కొన్ని రోజులుగా గుడిసెలు వేసుకుని ఉంటున్న ఆదివాసీ గిరిజనులకు మంగళవారం ఎఫ్‌డీవో రామ్మోహన్, సీఐ రమణమూర్తి, అటవీ సిబ్బంది కౌన్సెలింగ్ ఇచ్చారు. అటవీ భూమిలో ఉండటం సరికాదని, వెంటనే ఈ ప్రాంతం నుంచి ఖాళీ చేయాలని సూచించారు. ఏవైనా ఆధారాలు ఉంటే తీసుకువస్తే పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. వర్షాలు పడుతున్నందునా, అడవిలో ఉంటే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వారంరోజుల్లో నిర్ణయం తీసుకుని తెలియజేస్తామని, ఆదివాసీలు పేర్కొన్నట్లు తెలిసింది. వారి వెంట రేంజ్ అధికారి శ్రీధరచారి, దండేపల్లి ఎస్సై తహసీనొద్దీన్ తదితరులున్నారు.

లోడింగ్ కార్మికుల ధర్నా

కాసిపేట: తమ సమస్యలు పరిష్కరించాలని కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ లోడింగ్ కార్మికులు మంగళవారం రాత్రి గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తమకు పూర్తి స్థాయిలో అలవెన్స్‌లు కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, అదానీ గ్రూప్ కంపెనీని స్వాధీనం చేసుకున్న నాటి నుంచి ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సహకరించాలని కోరడంతో గేట్ మీటింగ్ ముగించుకొని వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే గడ్డం వినోద్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లోడింగ్ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన స్థలాల పరిశీలన



పరిశీలిస్తున్న అధికారులు

లక్సెట్టిపేట: మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి నది వద్ద వినాయక నిమజ్జనం కోసం ప్రదేశాన్ని స్థానిక మున్సిపల్ అధికారులు, పోలీసులు మంగళవారం పరిశీలించారు. నిమజ్జన ప్రదేశంలో గజ ఈతగాళ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసేందుకు సిబ్బందికి ఆదేశాలు అందించారు. అనంతరం పరిసరాలు పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్, తహసీల్దార్ దిలీప్‌కుమార్, సీఐ రమణామూర్తి, ఎస్సై గోపతి సురేష్, దండేపల్లి ఎస్సై తహసీయొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.



మంచిర్యాలఅర్బన్: దేవతామూర్తుల వేషధారణలో చిన్నారులు



భీమిని: వీగాం ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు




మంచిర్యాలఅర్బన్: శ్రీచైతన్య పాఠశాలలో వినాయక చవితి వేడుకల్లో..

మట్టి వినాయకులను పూజిద్దాం..

కోటపల్లి/లక్సెట్టిపేట/దండేపల్లి/జన్నారం/మంచిర్యాలరూరల్(హాజీపూర్): వినాయకచవితి పురస్కరించుకొని పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం ముందస్తుగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, చిన్నారులు మట్టితో వినాయకులను తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, మట్టితో తయారు చేసిన వినాయకులనే పూజించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు సూచించారు. కోటపల్లి మండలంలోని రాంపూర్ పబ్లిక్‌స్కూల్, మోడల్‌స్కూల్లో, జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలో, లక్సెట్టిపేట మండల కేంద్రంలోని ఆర్‌కే పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు అంటూ ర్యాలీ తీసి అవగాహన కల్పించారు. దండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులు తయారు చేశారు.

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాలలోని స్మార్ట్‌కిడ్స్, శ్రీ చైతన్య, అభ్యాస పాఠశాలల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. శివపార్వతుల, గణపతి వేషధారణలతో చిన్నారులు అలరించారు. అభ్యాస పాఠశాలలో వినాయక పండుగ విశిష్టతను చాటిచెప్పేలా 400 మంది చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది.

బెల్లంపల్లి/మందమర్రిరూరల్/భీమిని/శ్రీరాంపూర్/కాసిపేట/దండేపల్లి: ప్రజలు వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను పూజించాల ని, కృత్రిమ రంగులు వేసిన గణేష్ విగ్రహాలను వాడొద్దని విద్యార్థులు, ఉపాధ్యాయులు సూచించారు. బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ, భీమి నిలో వీగాం ఉన్నత పాఠశాల, కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థులు వినాయక ప్రతిమలు తయారు చేసి పంపిణీ చేశా రు. నో పొల్యూషన్, పీవోపీ గణపతి విగ్రహాలు వద్దు, మట్టి గణపతి విగ్రహాల ముద్దు వంటి నినాదాలు చేశారు. దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయం ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టిగణపతులు పంపిణీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా ఎస్‌వోటు జీఎం సత్యనారాయణ సింగరేణి ఆధ్వర్యంలో నస్పూర్ కాలనీలోని సేవా భవన్‌లో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. మందమర్రిలో మట్టితో చేసిన వినాయక ప్రతిమలను ఏరియా సీఈఆర్ క్లబ్ ఆవరణలో కార్మిక కుటుంబాలకు ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ ఉచితంగా పంపిణీ చేశారు.



వినాయక రూపంలో విద్యార్థుల ప్రదర్శన



శ్రీరాంపూర్: పంపిణీ చేస్తున్న సత్యనారాయణ



దండేపల్లి: విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు



కోటపల్లి: ఉపాధ్యాయులు, విద్యార్థులు



పెద్దంపేటలో...



జన్నారం: ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



గూడెంలో మట్టి గణపతుల పంపిణీ



మందమర్రిరూరల్: పంపిణీ చేస్తున్న శ్యాంసుందర్



కాసిపేట: వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



బెల్లంపల్లి: ర్యాలీలో విద్యార్థులు

గణపయ్య ఆగమనం

చెన్నూర్: పట్టణంలో గణపయ్య ఆగమనం కనుల పండువగా సాగింది. చర్చ్‌రోడ్డుకు చెందిన రుద్రసేనా గణేశ్ మండలి నిర్వాహకులు హైదరాబాద్ సంస్కృతి సంప్రదాయాలకు భిన్నంగా గణేశ్ విగ్రహ ఆగమన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పాత తహసీల్ కార్యాలయం ఎదుట భారీ సెట్టింగ్ ఏర్పాటు చేసి రుద్రసేనా గణేశ్ మండలి, మేర వాడ గణేశ్ విగ్రహాలను మండపాలకు తరలించారు. ఈ సెట్టింగ్ ఈవెంట్‌ను రుద్రసేనా యువత హైదరాబాద్ నుంచి రూ.2లక్షలు ఖర్చు చేసి తీసుకొచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థులు, యువతులు, యువకులు భారీ ఎత్తున పాల్గొని డ్యాన్స్‌లు చేశారు.



గణేశ్ విగ్రహాన్ని తీసుకొస్తున్న నిర్వాహకులు

'ఉపాధి'లో అవకతవకలు జరగకుండా చర్యలు

• ప్రజావేదికలో డీఆర్డీవో కిషన్

భీమారం: ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపట్టే పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డీఆర్డీవో కిషన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉపాధి పనులపై మంగళవారం నిర్వహించిన నాలుగో విడత సామాజిక తనిఖీ ప్రజావేదికకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రజల సొమ్మును ఖర్చు చేయడంతో పాటు దానికి జవాబుదారితనం పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఏడాది పాటు చేపట్టిన పనులపై గ్రామాల్లో ఉపాధి హామీ టీంతో తనిఖీలు నిర్వహించి తప్పులు తేలితే జరిమానా విధించినట్లు తెలిపారు. భీమారం మండలంలో గత సంవత్సరంలో రూ. 3కోట్ల 74లక్షలతో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు. అయితే 11గ్రామపంచాయతీల్లో జరిగిన పనులపై ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు. భీమారం, మద్దికల్ గ్రామాల్లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు పనిదినాలను దిద్దినందుకు రూ. 4వేల జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కిరణ్, ఎంపీడీవో మధుసూదన్, ఏపీవో జీనత్‌లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్డీవో కిషన్

స్పందించారు.. సరిచేశారు

సాక్షి ఎఫెక్ట్..

భీమారం: 'భగీరథ నీరు వృథా' అనే శీర్షికన మంగళవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు హైస్కూల్ సమీపంలో గల భగీరథ పైపులైన్ లీకును అరికట్టేందుకు గ్రామపంచాయ తీ సిబ్బంది తవ్వకాలు చేపట్టారు. అనంతరం పగిలిన పైపులైన్‌ను గుర్తించి జాయింటర్‌తో పైపుని సరిచేయించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



అక్షరాస్యత పెంపునకు ప్రభుత్వం కృషి

కోటపల్లి: అక్షరాస్యత పెంపునకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. మంగళవారం కోటపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులు, వీవోఏలకు ఉల్లాస్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఉల్లాస్ కార్యక్రమం ఎంతోగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంఈవో మొగిలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దండేపల్లి/చెన్నూర్/లక్సెట్టిపేట/తాండూర్: వయోజనులందరిని సంపూర్ణ అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యంగా ఉల్లాస్ పేరుతో అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాండూర్, లక్సెట్టిపేట, చెన్నూర్, దండేపల్లి ఎంఈవోలు మల్లేశం, శైలజ, దత్తకుమార్, చిన్నయ్య, నెన్నెల ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్‌హై వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో పేర్కొన్నారు. నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా మంగళవారం తాండూర్ మండలంలోని తంగళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో, లక్సెట్టిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ బాలుర ఉన్నత పాఠశాలలో, దండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో, నెన్నెల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి, వారిని విద్యావంతులుగా చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమాల్లో తాండూర్‌లో ఎంపీడీవో శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు సంపత్, వేణుగోపాల్‌రావు, లక్సెట్టిపేటలో రిసోర్స్ పర్సన్ పింగిళి వేణుగోపాల్, శ్రీకర్, నెన్నెలలో ఎంఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మధుమోహన్, ఏపీఎం త్రయంబకేశ్వర్, చెన్నూర్‌లో హెచ్‌ఎం అబ్దుల్ అమ్మద్, దండేపల్లిలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజేశ్వర్‌రావు, రిసోర్స్ పర్సన్‌లు లక్ష్మణచారి, రామరాజు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఏలు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



నెన్నెల: మాట్లాడుతున్న ఎంపీడీవో అబ్దుల్‌హై

బోధనోపకరణాలతో అభ్యసన ఆసక్తి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మనోజ్

బెల్లంపల్లి: బోధనోపకరణాలు విద్యార్థుల అభ్యసనంపై ఆసక్తి పెంపొందిస్తాయని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలస్థాయి బోధనోపకరణాల మేళాను ఆయన ప్రారంభించారు. విద్యా ప్రమాణాలు మెరుగు పర్చడానికి, ప్రతి పాఠశాలలో బోధనోపకరణాల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. బోధనోపకరణాలు విద్యార్థి కేంద్రీకృత బోధనలో కీలక పాత్ర పోషిస్తాయని, ఇదే స్ఫూర్తితో ప్రతి పాఠశాలలో బోధనోపకరణాలు వినియోగించి విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. బోధనోపకరణాలను పరిశీలించి, ఉపాధ్యాయుల సృజనాత్మకతను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యాదయ్య, సెక్టోరియల్ అధికారి సత్యనారాయణమూర్తి, కే. చౌదరి, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగ కార్యదర్శి పి. మహేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి పోచయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రఘుబాబు, దామోదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

31న రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

మందమర్రిరూరల్: ఈ నెల 31న మందమర్రి పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర స్థాయి కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆల్‌స్టైల్ మార్షల్ ఆర్ట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు హరికృష్ణ మంగళవారం తెలిపారు. సుమారు 500మంది క్రీడాకారులు పాల్గొంటారని, ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏరియా జీఎం దేవేందర్ తదితరులు హాజరవుతారని తెలిపారు.

తెలంగాణ మోడల్‌స్కూల్లో ఫుడ్‌ఫెస్టివల్

మంచిర్యాలఅర్బన్: స్థానిక తెలంగాణ మోడల్‌స్కూల్లో మంగళవారం ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయ వంటకాలు, వివిధ రాష్ట్రాల ప్రత్యేక రుచులు, డిష్‌లు ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు స్వయంగా వంటకాలు తయారు చేసి ప్రత్యేక స్టాల్స్ ప్రదర్శించారు. సర్వపిండి, పెసరట్టు, మిర్చి బజ్జీ, జొన్నరొట్టెలు వంటి తెలంగాణ రుచులు ఆకర్షించాయి. ఫుడ్‌ఫెస్టివల్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సంస్కృతిపై గౌరవం, సామూహిక నైపుణ్యాలను పెంపొందించటమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ బుచ్చన్న తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

మంచిర్యాలఅర్బన్: విద్యారంగ, ఉపాధ్యాయుల

సంక్షిప్త వార్తలు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధరణికోట వేణుగోపాల్, సూరినేని గంగాధర్ అన్నారు. జిల్లా పీఆర్టీయూ కార్యవర్గ సమావేశం సోమవారం రాత్రి నిర్వహించారు. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఉపాధ్యక్షుడు వీరశంకర్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వేణుగోపాల్, గంగాధర్‌లు ఎన్నికయ్యారు.

260మంది విద్యార్థులకు స్కూల్ కిట్స్

దండేపల్లి: మండలంలోని తాళ్లపేట జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు, ప్రాథమిక పాఠశాలలకు చెందిన సుమారు 260మంది విద్యార్థులకు 'షేర్ ది విజన్ స్వచ్ఛంద సంస్థ' రూ.1లక్ష విలువ చేసే స్కూల్ కిట్స్‌ను అందించారు. వీటిని సంస్థ అధ్యక్షుడు నారాయణరావు, ఎంఈవో చిన్నయ్య, ఎస్సై తహసీనొద్దీన్ మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు సుదర్శన్, ప్రభాకర్, గుమ్మడి రాజలింగు ట్రస్టు వ్యవస్థాపకుడు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

'హామీల అమలులో విఫలం'

మంచిర్యాలఅర్బన్: ఎన్నికల్లో విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్‌బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్‌నవీద్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏఐఎస్‌బీ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవటం సరికాదన్నారు. ఫీజు రియెంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దగ్గేటి అరుణ్‌కుమార్ ఎన్నికయ్యారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని ర్యాలీ

జన్నారం: మండలంలోని ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్, జిల్లా కార్యదర్శి దారంగుల ఎల్లయ్య, సహాయ కార్యదర్శి కిషన్, ఉపాధ్యక్షుడు నర్సయ్య, నాయకులు రాజనర్సు, నర్సయ్య పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యాలయంలో వన మహోత్సవం

భీమారం: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం మహిళా సాధికారత హబ్ ద్వారా వనమహోత్సవం నిర్వహించారు. హబ్ ఆర్థిక అక్షరాస్య నిపుణురాలు లిప్సిక విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

వినాయక మండపం కూల్చివేత

మందమర్రిరూరల్: పట్టణంలోని మొదటిజోన్ జగదాంబ టెంట్ హౌస్ పక్కన గల ఖాళీ స్థలంలో వినాయక నవరాత్రోత్సవాల కోసం మండపం ఏర్పాటు చేసుకుంటే మంగళవారం సింగరేణి ఎస్టేట్, సెక్యూరిటీ సిబ్బంది కూల్చివేశారని అంబేడ్కర్ సంఘం నాయకులు నెరువెట్ల శ్రీనివాస్, కనకం రాజు, విజయ్ ఆరోపించారు. ఏరియా జీఎం వద్ద అనుమతి కోసం వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. షెడ్డు వేస్తుండగా సిబ్బంది వచ్చి షెడ్డు పిల్లర్లు కూలగొట్టారన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై సీనియర్ ఎస్టేట్ అధికారిని నవనీత, ఏరియా సెక్యూరిటీ అధికారి నగునూరి రవిని 'సాక్షి' ఫోన్‌లో సంప్రదించగా సింగరేణి స్థలంలో సిమెంట్ పోల్స్‌తో మండపం ఏర్పాటు చేస్తే అడ్డుకున్నామని, పైపులతో మండపం ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఎలాంటి నిర్మాణం చేపట్టినా తొలగిస్తామన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జైపూర్: మండలంలోని ఇందారం ఐకే-1ఏ గనిపై ఈ నెల 30, 31న శ్రీరాంపూర్‌లో నిర్వహించే హెచ్‌ఎంఎస్ 26వ ద్వైపాక్షిక మహాసభల పోస్టర్లను మంగళవారం హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సారయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. నాయకులు అశోక్, సాయికుమార్, లక్ష్మణ్‌కుమార్, శ్రీనివాస్, సురేశ్ పాల్గొన్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

ఐఎన్టీయూసీలో చేరికలు



కండువా కప్పుతున్న జనక్ ప్రసాద్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7గనికి చెందిన పలువురు నాయకులు మంగళవారం ఐఎన్టీయూసీలో చేరారు. నస్పూర్ కాలనీలోని ఆ యూనియన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనక్‌ప్రసాద్ మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కష్టపడి పనిచేసిన వారికి యూనియన్‌లో తగిన గుర్తింపు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, కేంద్ర కమిటీ నాయకులు గరిగే స్వామి, తిరుపతి రాజు, జీవన్ జోయల్, నాయకులు రౌతు సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో నిరసన

జన్నారం: కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు జన్నారం మండల సమస్యల పరిష్కారంపై మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూధన్‌రావు, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలనే ప్రధాన డిమాండ్‌తో పాటు పలు సమస్యలపై మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండేకు వినతిపత్రం అందజేశారు. నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం స్వామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకుడు మోటపలుకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.